భారతదేశపు సర్వోన్నత న్యాయస్థానము

క్రిమినల్ అప్పిలేట్ జ్యూరిస్ డిక్షన్

క్రిమినల్ అప్పీలు నంబరు 603/2019

(యస్.ఎల్.పి. క్రిమినల్) నెం. 655/2019 ద్వారా)

జి. రమేష్ - అప్పీలుదారులు

మరియు

కనికే హరీష్ కుమార్ ఉజ్వల్

మరియు ఇతరులు - ప్రతివాదులు

తీర్పు:

డాక్టర్, ధనుంజయ, వై. చంద్రచూడ్ – న్యాయమూర్తి.

1. దాఖలా మంజూరు చేయనైనది.

2. సదరు అప్పీలు హైకోర్టు ఆఫ్ జుడికేచర్, హైద్రాబాద్ లో ఏక న్యాయమూర్తి గారి తీర్పు, తారీఖు 13 జూన్ నెల 2018 పై వచ్చినది. క్రిమినల్ పిటిషన్ నెం.5301/2014). 1వ ప్రతివాది దాఖలు చేసిన పిటిషన్ ను, 482వ సెక్షన్ క్రిమినల్ పిటిషన్ 1973 క్రింద సమ్మతించుచు, సదరు ఉన్నత న్యాయస్థానము ((3) క్రిమినల్ యమ్.పి.నెం.295/14, సి.సి.నెం.751/12 లో) స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ గారు సెక్షన్ 138 క్రింద చెల్లింపు బదలాయింపు చేయదగిన ఉపకరణము ఏన్.ఐ.ఏక్టు 1881 (సదరు చట్టము) పై వచ్చిన ఫిర్యాదు పై ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయడమైనది.

3. అప్పీలు దారే ఫిర్యాది. మొదటి ముద్దాయి ఒక భాగస్వామ్య సంస్థ. దాని పేరు వైనిక్కర్ కార్పోరేట్ సర్వీసులు.

4. 3వ ముద్దాయి కార్య నిర్వాహక భాగస్వామి మొదటి ప్రతివాది, రెండవ ముద్దాయిగా చూపబడిన సంస్థలో భాగస్వామి. ఫిర్యాదు దారు చెప్పేది ఏమనగా భాగస్వామ్య సంస్థ డేటా నమోదు పని చేయుచున్నది. డేటా నమోదు ఒప్పందములను పొందిన తరువాత, లఘు ఒప్పందములను ఇతర సంస్థలతో చేసికొని, సదరు పనులను కావించు కొనెడివారు. ఫిర్యాదులోని ముఖ్యమైన వివాదస్పదమైన, పేరాగ్రాఫ్ 1 నుండి 7 వరకు, ఈ కేసులో ఉన్నవి ఈ క్రింద పొందు పరచడమైనది.

1. ముద్దాయి నెం.3 అయిన కార్య నిర్వాహక డైరెక్టర్, మరియు ముద్దాయి నెం. 2 మెస్సర్స్ వెనికర్ కార్పోరేషన్, సేవలు, హైద్రాబాద్, వారు డేటా నమోదులో భాగస్వాములు. వారు డేటా నమోదు సేవలను ఒప్పందములు కుదుర్చుకొని, లఘు ఒప్పందములు చేసుకొని సదరు పనిని పూర్తి చేయుచున్నారు.

2. ముద్దాయిలు, డేటా సేవలను ఫిర్యాదు దారునికి ఆగస్టు నెల 2010 సంవత్సరములో ఇచ్చి, రూపాయలు 1,00,000/- ముందు జాగ్రత్త చర్యగా తీసుకున్నారు, సదరు మొత్తమును రెండు చెక్కుల రూపములో వారి ఖాత నెం.304011014482 ఇంగ్ వైశ్యా బ్యాంకులో 30.08.2010 నాడు జమ చేయబడినది. తదుపరి ఫిర్యాదు దారునికి డేటా నమోదు పని నిర్ణయించి, సెప్టెంబర్ 2010 నుండి డిసెంబర్ వరకు అప్పగించడమైనది.

3. ఫిర్యాదు డేటా సేవా పనులు ఆ నాలుగు నెలలో రూ.8,50,000 విలువ గల పనులను ఒప్పుకున్న విధముగా చేసెను. వారు చేసిన పనికి, చెక్కు నెం.929605 తేది 1-11-2010, ఏక్సిస్ బ్యాంకు హైద్రాబాద్, రూ.2,00,000 విలువ గల చెక్కులను, సెప్టెంబర్ నెలకు చేసిన పనికి, మరియు చెక్కు నెం.929620 తేది 18.12.2010 ఏక్సిస్ బ్యాంకు, హైద్రాబాద్, రూ.2,50,000/- విలువ గ ల చెక్కులను అక్టోబర్ నెలకి పనికి, జూరీ చేసినారు.

4. ఫిర్యాది దారు సదరు రెండు చెక్కులను, చెల్లింపుల కొరకు తన బ్యాంకు అయిన హెచ్.డి.ఎఫ్.సి, మహబూబ్ నగర్ నందు జమ చేయగా, ఆ రెంటిని బ్యాంకు వారు ఖాతాలో సరిపడు నగదు లేదని, వాపసు చేసినారు. సదరు చెక్కు వాపసు విషయమును ముద్దాయికి తెలియపర్చి, వాపసు కాబడిన చెక్కుల తాలుకు డబ్బును, తదుపరి నెలలైన నవంబర్ మరియు డిసెంబర్ 2010, పైకముతో చెల్లించమని అభ్యర్థించెను.

5. దరిమిలా ముద్దాయి నెం. 2, రూపాయలు 1,00,000/- ను అతని ఖాతా నెం. 10141560000576 నుండి ఫిర్యాదు దారుని ఖాతా నెం. 10141070007111, హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు, మహబూబ్ నగర్ తేది 08.02.2011 మరియు తేది 10.02.2011 నాడు బదలాయింపు చేసెను. వారు ఫిర్యాదు దారునికి మిగిలిన దానిని కొద్ది కాలములో చెల్లించెడి వాడినని భరోసా ఇచ్చెను. ముద్దాయి నెం. 2 ఫిర్యాదు దారునికి బావగారి కుమారుడైనందున, నమ్మి కొద్ది కాలము మౌనముగా ఉండిపోయెను. వారు చెల్లింపుల విషయములో లోపము చేసినందున, ఫిర్యాదు దారుడు

తన పనిని జనవరి నెల 2011 సంవత్సరం నుండి, సిబ్బందికి జీతాలు చెల్లింపులు చేయలేక సదరు పనిని కొనసాగించ లేకపోయెను.

6. తదుపరి అనేక సార్లు చేసిన పనికి రావలసిన పైకము రూ.7,50,000/- మరియు ముందు జాగ్రత్త కొరకు జమ చేసిన రూ.1,00,000/- చెల్లించమని కోరిన మీదట ముద్దాయి నెం. 3, మరో రెండు చెక్కులు నెం.929675 మరియు 929676 తేది 30.05.2011 మరియు 19.07.2011, ఒక్కొక్కటి రూ. 2,00,000/- ల విలువలో ఏక్సిస్ బ్యాంకు లిమిటెడ్, హైద్రాబాద్ వారివి, బాకీలోని కొంత భాగముగా ఇచ్చి, మిగతా సొమ్మును కొద్ది కాలములో చెల్లించెదను అని భరోసా ఇచ్చినాడు.

7. ఫిర్యాది దారుడు సదరు చెక్కు నెం. 929675 అతని బ్యాంకు నందు జమచేయగ, తేది. 30.05.2011 నాడు ఖాతాదారుని ఖాతాలో సరిపడు నిల్వ లేదని వెనక్కు ఇచ్చినారు. ఫిర్యాదు దారుడు సదరు విషయమును ముద్దాయికి తెలుపగా, అతను ఇంకొకసారి జులై 2011లో, రెండు చెక్కులను జమ చేయమని భరోసా ఇచ్చినాడు. అతని విన్నపము మేరకు ఫిర్యాదు దారుడు ఆ రెండు చెక్కులు నెం. 929675 మరియు 929676 లను 2011 జులై మాసములో మరల జమ చేయగా, బ్యాంకు నందు సరిపడ నిల్వ ఖాతాదారుని ఖాతాలో లేనందున, ఆ రెండు చెక్కులు తేది 14.07.2011 మరియు 20.07.2011 నాడు వాపసు కాబడినవి. అప్పటి నుండి ఫిర్యాదు దారుడు ముద్దాయిని చెక్కులలోని పూర్తి మొత్తం చెల్లింపు కొరకై, సంప్రదించుటకు ప్రయత్నించినను, వారు సదరు ఫిర్యాదును విస్మరించెను. ఫిర్యాదులోని 8వ పేరాలో, ఒక నోటిసు చెల్లింపు కొరకు 30 రోజుల వ్యవధిలో అనగా 1వ తారీకు ఆగస్టు నెల 2011 సంవత్సరంలో చెక్కు నిరాధారణకు గురి అయిన వెంటనే ఇవ్వబడినది, అయినను చెల్లింపు జరగలేదు.

5. సదరు ఫిర్యాదును 19వ తారీఖు సెప్టెంబర్ నెల 2011 సంవత్సరములో స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ 1వ గ్రేడ్ కోర్టు నందు దాఖలు చేయబడినది. 1వ ప్రతివాది కోర్టులో హాజరు కానందున ప్రతివాది పై, బెయిలుకు ఆమోదం గాని వారంట్ జారీ చేయబడినది. సదరు వారంటు మరల వెనక్కు తీసుకోవడమైనది. 1వ ప్రతివాది సెక్షన్ 482 క్రింద కేసు వేయడమైనది. ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) సదరు కేసును ఉత్తర్వులు మరియు తీర్పు ద్వారా కొట్టి వేసెను.

6. ఫిర్యాదు దారుడు ఫిర్యాదుల్ని 5వ పేరాలో సెక్షన్ 138 క్రింద లేవనెత్తిన అంశములు, ప్రతివాదిని క్రిమినల్ కేసులో ఇరికించిటకు తగినవి కావని హైకోర్టు భావించినది. హైకోర్టు వారి అభిప్రాయం పైననే ప్రస్తుత అప్పీలు ఈ కోర్టు పరిశీలనలో ఉంది.

7. అప్పిలెంట్ తరుపు న్యాయవాది మిస్. బాబనదాస్ గారి వాదన ఏమనగా హైకోర్టు ఫిర్యాదును కొట్టివేయడం వలన అది స్పష్టమైన తప్పు చేసినది. ఈ సంధర్భముగా న్యాయవాది ఈ కోర్టులో ఇవ్వబడిన తీర్పు గునమల సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు అనుమెహతా మరియు ఇతరుల కేసులోని తీర్పును ఉదాహరించుచు, చెప్పినది ఏమనగా ఫిర్యాదులో అంశములు సరిపోవుననియు మరియు 141 సెక్షన్ క్రింద ఫిర్యాదుకు ఆ అంశములు సరిపోవునని వాదించినారు.

8. మరోవైపు 1వ ప్రతివాది తరుపు న్యాయవాది అభిమన్యు భండారి వాదన ఏమనగా, 141 (1) సెక్షన్ క్రింద, ఒక తప్పు చేసిన వ్యక్తి ఒక కంపెని అయినచో, అ సదరు వ్యక్తి ఒక సంస్థ అయినచో, దానిలోని అందరు వ్యక్తులు, ఒక తప్పును చేసినట్లయితే, నేరము చేసిన సమయములో అందులోని భాగస్వాములు (ఇన్ చార్జ్) లు అ కంపని వ్యవహారములో అందరు భాద్యులుగా తప్పు చేసినట్లు భావించవలెను. అతను చెప్పేది ఏమనగా, 1వ ప్రతివాది "కంపని" ఇన్ చార్జిగా ఉన్నాడని, సదరు ఫిర్యాదులో ఎక్కడ పేర్కినలేదు. 1వ ప్రతివాది తరుపున అతని వాదన ఏమనగా, అతడు కువైట్ లోని జాతీయ బ్యాంకునందు ఉద్యోగిగా ఉన్నాడు. కావున అతనికి భాగస్వామ్య సంస్థలోని రోజువారి కార్యకలాపములతో సంబంధము లేదు. అట్టి పరిస్థితులలో న్యాయవాది గారి నివేదన ఏమనగా, ఉన్నత న్యాయస్థానము, సదరు ఫిర్యాదున కొట్టివేసినందున, సర్వోన్నత న్యాయస్థానం తనకు గల విశేష అధికారము 136 (ఆర్టికల్) క్రింద ఉపయోగించకుండ, హైకోర్టువారి తీర్పు మరియు ఉత్తర్వులపై కల్పించుకోవద్దని నివేదించుచున్నాడు.

9. సెక్షన్ 141(1) ఈ క్రింద విధముగా ఉన్నది.

> "1. సెక్షన్ 138 క్రింద తప్పు చేసిన వ్యక్తి ఒక కంపెని ఆయనచో, అందులోని అందరు ఆ సమయములో నేరము చేసినచో, ఇన్ చార్జ్ అయినను, ఆ కంపెని సాగించే కార్య కలాపములకు అందరు భాద్యులే, మరియు వారందరు తప్పు చేసినట్టే, వారందరి పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవచ్చును. అయితే ఈ ఉప సెక్షన్ ప్రకారం ఒక వ్యక్తి తనకు ఈ నేరం ఇతని దృష్టికి రాలేదని, నిరపరాధి అని నిరూపించుకుంటే, లేదా అతను అన్నివిధములుగా ఆ నేరము నిరోధించుటకు శ్రద్ధ చూపించినట్లయితే (ఇంక తదుపరి ఏమనగా, ఒక వ్యక్తి ఒక కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గాని, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గాని, లేదా ఒక ఆర్ధిక కార్పోరేషన్, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గాని, రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గాని, ఏదైనను పని చేయుచు, ఒక సంస్థలో డైరెక్టర్ గా ఉన్నను, ఈ సెక్షన్ క్రింద అతను శిక్షార్హుడు కాదు).

2. అయినప్పటికి ఉపసెక్షన్ (1) లో పొందుపరచినట్లు ఏదైన ఒక అధికారి ఈ చట్టము ప్రకారం సంస్థలో నేరం చేసి, అది, అతని సమ్మతి మరియు ఉద్దేశపూర్వకముగా సమ్మతించినను, లేదా దానికి అతనిపై ఆరోపించినను, లేదా అతనికి అశ్రద్ధ ఉన్నట్లయితే, ఏ డైరెక్టర్, మేనేజర్, సెక్రటరీ లేదా ఇతర అధికారులు అందరు కూడా ఆ నేరంలో నేరస్థులుగా భావించి, వారిపై కేసువేసి, మరియు వారిని శిక్షించవచ్చును."

ఆ సెక్షన్ విశదీకరించునది ఈ క్రింది విధముగా యున్నది.

"విశదీకరణ: సదరు సెక్షన్ కొరకు.

a. "సంస్థ" అనగా వ్యవస్థ కార్పోరేట్, సంస్థ అయిన, లేదా ఏ అసోషియేషన్ వ్యక్తుల సమూహమైన

మరియు

b. "డైరెక్టర్" ఒక సంస్థకు సంభంధించి, అనగా ఒక భాగస్వామి ఆ సంస్థలో"

10. సెక్షన్ 141 లో విశదీకరించినట్లుగా, "కంపెని" అనగా ఎవరైనను కార్పోరేట్ మరియు సంస్థలో ఉండే వ్యక్తులు. 141 వ సెక్షన్ లోని ఉపసెక్షన్ (1) సిద్ధాంతము ఏమనగా, 138 స్సెక్షన్ ప్రకారము ఒక కంపెని నేరమునకు పాల్పడినట్లయితే, సదరు కంపెని మరియు దానిలోని అందరు వ్యక్తులు, నేరము జరిగిన సమయంలో, ఇన్ చార్జ్ గా ఉన్నవారు కంపెనీకి వ్యాపారములో వారి ప్రవర్తనకు భాద్యులు. కావున వారు నేరస్థులుగా పరిగణించబడును.

11. నిర్ణయించినట్లుగా పైన ఉదహరించిన క్లాజు యొక్క ఆవశ్యకతను పూర్తి చేసినారా లేదా, ఈ సంధర్భముగా న్యాయము యొక్క సిద్ధాంతమును వారు దృష్టిలో పెట్టుకోవలనసినది ఏమనగా, ఒక భాగస్వామ్యము అనేది సంగ్రహముగా తెలుసుకోవలసినది సంస్థలోని భాగస్వాములు ఎవరు అనేది సూచించవలెను. కంపెనీని సంస్థతో జత చేయబడినది (ఎ) లోని అర్థము మరియు కల్పిన తలచుకోవలెను.

12. ప్రస్తుత విషయము ఏమనగా ఫిర్యాదులోని అంశములు 141 (బి) సెక్షన్లోని అంశములకు సరిపోవునా లేదా అనేది. సదరు విషయమై, ఫిర్యాదులోని అంశము సూక్షమముగా చదివి, నిర్ధారణకు రావలెను. ఫిర్యాదులోని అంశములు ఏమనగా, ఫిర్యాదు దారుని వాదన భాగస్వామ్య సంస్థలో 1వ ప్రతివాది భాగస్వామి మరియు అతను డేటా నమోదు కొరకు ఒప్పందము పొంది వాటిని ఫిర్యాదు దారునితో ఉప ఒప్పందము కుదుర్చుకున్నాడు. ఫిర్యాదు దారుని వాదన ఏమనగా ముద్దాయి రూ.1,00,000, కాషన్ మనిగా స్వీకరించి డేటా నమోదు పని ఇచ్చినాడు.

సదరు డేటా నమోదు పని పూర్తి అయిన పిదప ముద్దాయి రెండు చెక్కులు, తేది 1 నవంబర్, 2010 మరియొక చెక్కు తేది 18 డిసెంబర్, 2010 గా 2,00,000 మరియు 2,50,000లు. (వరుస క్రమములో) జారీ చేసినాడు. వాటిని చెల్లింపు నిమిత్తం కొరకు జమ చేయగా, ఖాతాలో సరిపడు నిలవలు లేవని వాపసు చేసినారు తదనంతరము మాత్రమే సదరు 1వ ప్రతివాది, రూ. 1,00,000 లను అతని ఖాతా నుండి 8 ఫిబ్రవరి, 2011 మరియు 10 ఫిబ్రవరి 2011 లో బదిలిచేసినాడు. ఫిర్యాదులోని అంశములు తెలియ చేయునది ఏమనగా, కక్షిదారులు, బంధువులు అయి వున్నారు. తదుపరి కార్య నిర్వాహక సభ్యుడు రెండు చెక్కులు 30 మే నెల 2011, మరియు 19 జూలై నెల 2011తో 2,00,000/- విలువతో రెండు చెక్కులు జారీ చేసినాడు. తదిపరి ఆరెండు చెక్కులు ఖాతాలో సరిపడు నగదు లేని కారణంగా వాపసు అయిన పిదప, ఫిర్యాదు దారుని అభియోగ మేమనగా తను ముద్దాయిలకు సదరు విషయం తెలియపరచగా, వారు ఆ రెండు చెక్కులను మరల ఖాతాలో జమచేసినచో వాటి చెల్లింపులు జూలై నెలలో చెల్లించెదనని హామి ఇచ్చినారు.

13. అతను సమర్పించునది ఏమనగా, పైన తెలిపిన అభియోగములు 141 సెక్షన్ క్రింద సరిపోవుననియు నిజముగా 1వ ముద్దాయి కూడ సదరు సంస్థ నందు భాగస్వామియే.

14. సహజ సూత్రములను గురించి న్యాయమును చెప్పే ద్విసభ్య న్యాయమూర్తులు అయిన ఇదే ధర్మాసనము "గున్నమల సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (పైన తెల్పిన) దానిని ఉటకించినాడు.

> 30. ఒక పిటిషన్ ను కొట్టి వేసే క్రమములో, ప్రస్తుతములో మన ముందున్న కేసులు, సదరు ఫిర్యాదును మొత్తముగా చదివినచో, ఉన్నత న్యాయస్థానములో మౌళికముగా సమర్పించినవి అభియోగములు సరిపోవునని గ్రహించవచ్చు. అది డైరెక్టర్ గారి మీద ఉన్న కేసు చూడవచ్చు, డైరెక్టర్ గారి మీద ఉన్న అభియోగము చెడినట్లుగా సమర్పించుటకు ఏమియు లేదు, మరియు ప్రాధమికముగా ఆయన మీద అభియోగము లేదని, చెప్పుటకు తగిన అభియోగము లేదని చెప్పదగదు. కనుక అతని పాత్ర ఉన్నదో లేదో కేసు విచారణలో తెలుసుకోవచ్చును. తదుపరి కేసు నందు ఉన్నత న్యాయస్థానము, సదరు పిటిషన్ ను, ప్రాధమికముగా ఉన్న అభియోగములు రద్దు చేయవచ్చును. సదరు ఉన్నత న్యాయస్థానము తప్పు పట్టలేని, లేదా ఒప్పు కోదగిన సాక్ష్యములు లేవని భావించినచో, డైరెక్టర్ గారు ఏనాడు ఇంచార్జిగా లేరని మరియు డైరెక్టర్ గారు ఈ వ్యాపార లావాదేవిలలో భాధ్యుడు కాదు అని ఒక అభిప్రాయమునకు వచ్చినచో, సదరు వ్యక్తిని చేయని నేరమునకు క్రింది కోర్టు నందు నిలుపుట, న్యాయమును దుర్వినియోగము చేసినట్లే అగును.

31. ప్రాధమికముగా అభియోగము జారీ చేసినచో, ఫిర్యాదు దారుడు డైరెక్టర్ కు వ్యతిరేకముగా ముందుకు సాగవచ్చును. అయితే ఒక డైరెక్టర్ గారి మీద నిరాధారమైన ఆరోపణలు చేసినారు అని భావించినచో, సదరు వ్యక్తి సెక్షన్ 482 ప్రకారము వాటిని కొట్టి వేయమని చెప్పి, అతని ప్రమేయము చెక్కు జారీలో ఏమిలేదని తెల్పుచు, ఉన్నత న్యాయస్థానము నందు వాటిని రద్దు చేసుకొనుటకు కావలసిన సాక్ష్యములు లేదా ఒప్పుకో తగిన పరిస్థితులని వివరించుచు, తన వాదనను సమర్పించవలెను. సదరు వ్యక్తి తనను క్రింది కోర్టులో ముద్దాయిగా నిలుపుట న్యాయమును దుర్వినియోగము చేయడమే అనే వాదనను ధృవీకరించవలసి ఉంటుంది. కాని ప్రాధమికమైన అభియోగములను సరియైన వివరణలు లేకుండా, తన ప్రమేయం లేదని ఫిర్యాదు రద్దుచేయవనియు, ఎందుకనగా మామూలుగా ప్రాధమిక అభియోగములు అతనిని క్రింది కోర్టులో విచారించుటకు సరిపోవును, ఎందుకనగా తదుపరి అతని పాత్ర ఏమిటనేది క్రింద కోర్టు ద్వారా తెలుసుకోవచ్చును. ఫిర్యాదును, రద్దు చేయడమనేది గంభీరమైన విషయము. అడిగినంత మాత్రమున ఫిర్యాదును కొట్టివేయరాదు. సదరు ఫిర్యాదును కొట్టివేయుటకు, డైరెక్టర్ గాని లేదా అందరు ఎటువంటి నేరము చేయలేదని చెప్పవలసి ఉంటుంది.

15. ప్రస్తుత కేసులో ఫిర్యాదులోని సంబంధిత పేరా గ్రాఫ్ లోని అంశములు, పైన పేర్కొనబడినట్లుగా, ఫిర్యాదులోని అంశములు సరిపోవును. అవి (I) భాగస్వామ్యము తీరు, (II) సదరు వ్యాపారములో జరుగుచున్నవి, (III) వ్యాపారములో ప్రతి ముద్దాయి యొక్క పాత్ర, ముఖ్యముగా ఫిర్యాదులో పేర్కొనబడిన అంశములు చాలును. అభియోగములోని అన్నిచోట్ల, ముద్దాయిల ప్రస్థావన సమిష్టిగా అనే అర్థముగా ఉన్నది. దానికి తోడు, ఈ కాంట్రాక్టుకు సంబంధించి ప్రతి ఒక్కరి పాత్ర దానిని నిర్వహించు దానిలో, చివరిగా చెక్కుల నిరాధారణ విషయం అనేది విశదము అగుచున్నది.

16. ఫిర్యాదులో పొందుపరచిన అంశములు వాస్తవముగా, మొదటిసారి జారీ చేయబడిన చెక్కులు సరియైన నిల్వలేక వాపసు చేయబడినవి. ఇంకా చెప్పేది ఏమనగా, మొదటి ప్రతివాది రూ.1,00,000లు 8వ తారీఖు ఫిబ్రవరి నెల 2011, మరియు 10వ తారీఖు ఫిబ్రవరి నెల 2011లో బదలాయింపు చేసినాడు. ఫిర్యాదులో ఇంకా అంశములు, రెండవసారి కూడ జారీ చేసిన చెక్కులు నిరాదరణ చేయబడి నందున, ముద్దాయి ఫిర్యాదు దారుడు చెప్పినది ఏమనగా, వాటిని తిరిగి, చెల్లింపునకు జమ చేసినచో జూలై నెల 2011లో వాటిని ఆధరించెదనని భరోసా ఇచ్చినాడు. పైన పేర్కొన్న అభియోగములు 141 (1) సెక్షనుకి కావలసిన అవసరములకు సరిపోవును.

17. ఉన్నత న్యాయస్థానము మొదటి ముద్దాయి ఒక కంపెని అనియు, మరియు ఇతర ఇద్దరు ముద్దాయిలు డైరెక్టర్స్ అని ముందుకు సాగినది. సెక్షన్ 141 లో "కంపెని"అనే పదానికి నిస్సందేహముగా, ఒక సంస్థను లేదా గ్రూప్ వ్యక్తులుగా తెలుపుచున్నది. వాస్తవముగా ప్రస్తుత కేసులో ఉన్నత న్యాయస్థానము, ఈ కేసులోని మొదటి ముద్దాయి, భాగస్వామ్య సంస్థ, ఇతర ముద్దాయిలు కూడ ఆ సంస్థలో భాగస్వాములే అనే విషయంలో పొరబడినది.

18. ఏది ఏమైనప్పటికి, పైన చెప్పిన కారణములతో, ఉన్నత న్యాయస్థానము ఈ క్రిమినల్ కేసులో 1వ ప్రతివాది పైన ఉన్న కేసు రద్దు చేయు విషయములో తప్పు చేసినది. అనే అభిప్రాయమునకు మేము వచ్చినాము.

19. తదను గుణంగా మేము ఈ అప్పీలును సమ్మతించుచు, ఉన్నత న్యాయస్థానము తేది 13 జూన్, 2018 నాడు ఇచ్చిన తీర్పు కొట్టివేయుచు తీర్పు చెప్పడమైనది.

20. ఇట్టి సమయములో, అభిమన్యు భండారి గౌరవ న్యాయవాది గారు సమర్పించునది ఏమనగా 1వ ముద్దాయిని క్రింది కోర్టులో హాజరు కాకుండా ఉండేలా ఉత్తర్వులు ఇవ్వమని కోరడమైనది. మేము 1వ ముద్దాయిని క్రింది కోర్టులో ఈ విషయమై ఆర్జి వేసుకొనుటకు వీలు కల్పించుచు, అట్టి విషయములో గౌరవ క్రింది కోర్టు న్యాయమూర్తి గారు దానిని చట్ట ప్రకారము నిర్ణయించెదరని తెలియజేయడమైనది.

x x x x x x

డా. ధనుంజయ.వై. చంద్రచూడ్ న్యాయమూర్తి,

హేమంత్ గుప్త – న్యాయమూర్తి

న్యూఢిల్లి,
ఏప్రిల్ 5, 2019.

<u>గమనిక</u>: స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు, అతడు/ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము. ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలము ఆంగ్లమున గల తీర్పు ప్రామాణికమైనది.